A1TV NEWS

# ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంచిక :01 సంపుటి : 47 మంగళవారం 15 08-2023 ఆగస్టు పేజీలు 4. వేల :4 /

# కొండలను గుట్టలను కూడా వదలడం లేదు



అనకాపల్లి,ఆగస్ట్14

జగన్ ప్రభుత్వంపై జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మరోసారి విరుచుకు పడ్డారు. సోమవారం విసన్నపేట భూములను సందర్శించిన పవన్ ఆపై మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో యువతకు ఉపాధి లేదని.. జాబ్ క్యాలెండర్ లేదని మండిపడ్డారు. అడ్డగోలుగా రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని ఆరోపించారు. వాల్టా చట్టం తుంగలోకి తొక్కారన్నారు. ఉత్తరాంధ్ర మీద వైసీపీ ప్రభుత్వానికి ప్రేమ లేదని.. కేవలం ఉత్తరాంధ్ర భూములు మీదే ప్రేమ అంటూ వ్యాఖ్యలు చేశారు. పర్యావరణ విఘాతం కలిగిందన్నారు. ఈ ఉరిలోకి రావడానికి ఇరుకు రోడ్ ఉందని.. కానీ వీరి రియల్ ఎస్టేట్‌కు మాత్రం పెద్ద రోడ్ వేసుకున్నారని మండిపడ్డారు. మంత్రి గుడివాడ అమర్నాథ్ కాదు.. నేను సీఎంనే అడుగుతున్నాను. ఏంటీ ఈ దోపిడీ, దాష్టీకం అంటూ ప్రశ్నించారు. కొండలను పిండి చేశారని.. ప్రభుత్వ భూములు, రైతులు భూములను ఆక్రమించి వ్యాపారం చేస్తున్నారని తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. విసన్న పేట భూములు మీద కేంద్ర పర్యావరణ శాఖకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. అలాగే గ్రీన్ ట్రిబ్యునల్‌కు కూడా ఫిర్యాదు చేయనున్నట్లు పవన్ కళ్యాణ్ వెల్లడించారు. వైసీపీ నేతలు మాత్రం పెద్ద అక్రమ వెంచర్లతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని పవన్ కళ్యాణ్ మండి పడ్డారు. ఉత్తరాంధ్ర మీద వైసీపీ ప్రభుత్వానికి ప్రేమ లేదని.. కేవలం ఉత్తరాంధ్ర భూములు మీదే ప్రేమ అంటూ వ్యాఖ్యలు చేశారు. విస్సన్నపేట ఉరిలోకి రావడానికి ఇరుకు రోడ్ ఉందని.. కానీ వీరి రియల్ ఎస్టేట్‌కు మాత్రం పెద్ద రోడ్ వేసుకున్నారని మండిపడ్డారు. ఉత్తరాంధ్ర భూములను దోచేస్తుంటే మాట్లాడేవాడు లేడని, స్థానిక ఎమ్మెల్యేలు కూడా వత్తాసు పలుకుతున్నారని మండిపడ్డారు.

విస్సన్నపేట గ్రామంలో అనుమతులు లేనిచోట రియల్ ఎస్టేట్ వెంచర్ ఏర్పాటు చేశారని ఆరోపించారు. ఇక్కడ ఉన్న 600 ఎకరాలు పోరంబోకు, దళితుల భూములని, అంతేకాదని, ఇది క్యాచ్‌మెంట్ ఏరియా అన్నారు. తెలంగాణలోను ఇలాగే దోచేస్తే తన్ని తరిమేశారన్నారు. క్యాచ్‌మెంట్ ఏరియాలో రియాల్టీ వ్యాపారం ఎలా చేస్తారని ప్రశ్నించారు. తాను సీఎం జగన్‌కే చెబుతున్నానని, మధ్యలో వచ్చి మాట్లాడే మంత్రులను పట్టించుకోనన్నారు. సీఎంగా ఉంటూ ఆయన చేసే అవినీతిని బయటపెడతామన్నారు. ఈ అక్రమాలకు జగన్, రెవెన్యూ శాఖ, కలెక్టర్, అధికారులు బాధ్యత తీసుకోవాలన్నారు. ప్రాథమిక హక్కులను ఎలా ఉల్లంఘిస్తారని ప్రశ్నించారు. ఇక్కడ దళితులకు ఇచ్చిన భూములు ఉన్నాయని, ఇక్కడ రోడ్లు ఎలా వేస్తారని నిలదీశారు. అడ్డగోలుగా భూములను దోచేస్తుంటే కలెక్టర్ ఏం చేస్తున్నారన్నారు.

డీఎస్సీ నోటిఫికేషన్ లేదు.. జాబ్ క్యాలెండర్ లేదు... కానీ వేల కోట్లు దోచుకోవడానికి వైసీపీ నాయకులు రియల్ ఎస్టేట్ వెంచర్లు మాత్రం వేస్తారన్నారు. గ్రామాల్లో కనీసం రోడ్లు లేవని, కానీ ఇక్కడి రియాల్టీ వెంచర్‌లో 100 అడుగుల రోడ్డు, హెలిప్యాడ్ ఉందన్నారు. దళితుల భూములు, సాగునీటి ప్రాజెక్టులు ఆక్రమించి రూ. 13వేల కోట్ల దోపిడీకి పాల్పడ్డారన్నారు. పర్యావరణాన్ని ధ్వంసం చేస్తున్నారని, సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన భూములు అమ్ముకుంటున్నారని ఆరోపించారు. స్థానిక రైతులు భూకుంభకోణంపై ఫిర్యాదు చేశారని, అందుకే దీనిని పరిశీలించేందుకు వచ్చినట్లు చెప్పారు.



## ట్రబుల్ షూటర్

## డీకే శివకుమార్‌తో వైఎస్ షర్మిల భేటీ.

ఆంధ్ర ప్రదేశ్ బెంగళూరు ఆగస్టు14: వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ వ్యవస్థాపకురాలు వైఎస్ షర్మిల పలుమార్లు డీకే శివకుమార్‌ను భేటీ కావడం ప్రత్యేకతను సంతరించుకుంటోంది.తెలంగాణలో ఎన్నికల వేడికి ముందే వైఎస్ఆర్ తెలంగాణ పార్టీని కాంగ్రెస్?లోకి విలీనం చేస్తారనే ప్రచారం రోజురోజుకు పెరుగుతోంది. వీటి వ్యూహం వెనుక ట్రబుల్ షూటర్ డీకే శివకుమార్ ఉన్నట్టు తెలుస్తోంది. వైఎస్ షర్మిల, డీకే శివకుమార్ ఇప్పటికే రెండు మూడుసార్లు భేటీ అయిన విషయం తెలిసిందే. తాజాగా నాలుగైదు రోజులక్రితం కూడా కలసినట్టు ప్రచారం సాగుతోంది.

## ఎంత మంది వచ్చినా జగన్ వెంట్రుకను కూడా టచ్ చేయలేరు: అనిల్ కుమార్ యాదవ్

ఎంత మంది కట్టకట్టుకు వచ్చినా జగన్ వెంట్రుకను కూడా టచ్ చేయలేరని మాజీ మంత్రి, నెల్లూరు సిటీ ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ అన్నారు. "యూపీఏ అధికారంలో ఉన్న సమయంలో సోనియా గాంధీని చూసి దేశం మొత్తం భయపడుతుంటే.. ఆమెనే భయపెట్టిన వ్యక్తి జగన్. జగన్‌ను ఆటాడించే దమ్ము, ధైర్యం ఉన్న మొగోడు ఏపీలో ఇప్పటి వరకు పుట్టలేదు. నవ్వుతూ కామ్‌గా ఉన్నాడులే, ఏమీ చేయలేడులే అనుకుంటున్నారేమో.. దేశంలో చాలా మందిని గడగడలాడించి ముఖ్యమంత్రి అయిన వ్యక్తి జగన్" అని చెప్పారు. పవన్ కళ్యాణ్ మాట్లాడటం వల్ల శ్రమ దండగ, వారాహికి పెట్రోల్ దండగ అని అనిల్ కుమార్ యాదవ్ అన్నారు. పవన్ మాట్లాడేవి, చెప్పేవి ఏమీ జరగవని అన్నారు. 2024లో జగన్ ఒక్కరే మీ అందరినీ ఓడించి హైదరాబాద్‌కి పంపించడం ఖాయమని చెప్పారు. 2024లోనూ పవన్ ఓటమి ఖాయమని, ఏపీలో తమ గెలుపును ఎవరూ ఆపలేరని ధీమా వ్యక్తం చేశారు. "పవన్‌కి జై కొడుతూ పిల్ల సైనిక్స్ తమ భవిష్యత్ పాడు చేసుకుంటున్నారు. పవన్ ఫ్యూచర్‌కే క్లారిటీ లేదు.. మీకు ఆయన ఏం భరోసా ఇస్తారు. అభిమానం పేరుతో యువకుల జీవితాలను నాశనం చేస్తున్నారు" అని ఆరోపించారు.



## దత్తాత్రేయతో చంద్రబాబు భేటీ

సిమ్లా,ఆగస్ట్14(

:టిడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హిమాచల్‌ప్రదేశ్ పర్యటనలో బిజిబిజీగా గడుపుతున్నారు. తన సతీమణి భువనేశ్వరితో కలిసి బాబు హిమాచల్ టూర్‌కు వెళ్లారు. పర్యటన ముగించుకొని తిరిగొస్తూ తెలుగు వ్యక్తి, హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయను హర్యానా రాజ్‌భవన్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. బాబు దంపతులకు గవర్నర్, ఆయన సతీమణి బండారు వసంత రాజ్‌భవన్‌కు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చంద్రబాబు, భువేశ్వరికి శాలువా కప్పి, కృష్ణుడి విగ్రహాన్ని గవర్నర్ దంపతులు అందజేశారు. సుమారు అరగంటకు పైగా బాబు–దత్తన్న చర్చించుకున్నారు. గవర్నర్ ఆరోగ్యంపై బాబు ఆరాతీశారు. ఈ సందర్భంగా తెలుగు రాష్ట్రాల రాజకీయాలపై కూడా చర్చ జరిగినట్లు తెలియవచ్చింది. ఈ భేటీకి సంబంధించి హర్యానా రాజ్‌భవన్ నుంచి అధికారిక ప్రకటన వెలువడింది.



# సమర సాంస్కృతిక కార్యక్రమాలు విజయవంతం.- "సిఐటియు

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 14:

బ్రిటిష్ పాలనకు చరమగీతం పడి 77 సంవత్సరాలు కావస్తున్న సందర్భంగా నంద్యాల పట్టణంలోని శ్రీ రామకృష్ణ డిగ్రీ కళాశాలలోని వివేకానంద ఆడిటోరియంలో సిఐటియు రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘం ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో సమర సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిఐటియు జిల్లా అధ్యక్షులు వి యేసు రత్నం అధ్యక్షత వహించగా ప్రజా సంఘాల నాయకులు కార్యకర్తలు 1000 మందికి పైగా కళాకారులు, దేశభక్తి గేయాల, కళాకారులు చిన్నపిల్లలు ఆటపాటలతో అదరగొట్టడం జరిగింది.

ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఏ రాజశేఖర్ ,జిల్లా ఉపాధ్యక్షులు తోటమద్దులు, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మణ్, కే మహమ్మద్ గౌస్ ,రైతుసంఘం జిల్లా సహాయ కార్యదర్శి రామచంద్రుడు, సిఐటియు జిల్లా కార్యదర్శి వెన్న బాల వెంకట్ అంగన్వాడి వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు షేభారాణి, నిర్మలమ్మ , ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి రమణకుమారి నాయకురాలు నాగమణి రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రామచంద్రుడు ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వెంకటేశ్వర్లు నాగరాజు

నాతోపాటు జిల్లా నలుమూలల నుండి నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిఎంహెచ్వో డాక్టర్ వెంకటరమణ గారు మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలు కావస్తున్న పేద ప్రజలు ఇంకా ఉన్నారని దేశం మరింత అభివృద్ధి చెందాలి అంటే ప్రతి ఒక్కరికి విద్యా వైద్యం కూడు గూడు గుడ్డ అందరికీ అందుబాటులోకి రావాలి ఇప్పుడే మనం అభివృద్ధి చెందుతామని దలంటూ లేకుండా చూడాలన్న స్వాతంత్ర్య సమరయోధుల కలలను నెరవేర్చుకోవడం కోసం అందరం కృషి చేయాలని అన్నారు అనంతరం సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ నాగరాజు రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఏ రాజశేఖర్, జిల్లా అధ్యక్షులు టి రమేష్ కుమార్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు తోట మద్దులు, ఎల్లయ్య ,భాస్కర్ రెడ్డి, సిఐటియు పట్టణ అధ్యక్ష ,కార్యదర్శులు లక్ష్మణ్, కే మహమ్మద్ గౌస్, జిల్లా సహాయ కార్యదర్శి వెన్న బాలవెంకట్, నిర్మలమ్మ, రమణకుమారి, నాగమణి, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రామచంద్రుడు, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వెంకటేశ్వర్లు , నాగరాజులు పాల్గోని మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి కార్మికులకు ఉన్న 44 చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా కుదింపు చేసి పెట్టుబడుదారులకు, కార్పొరేట్ సంస్థలకు నయా బానిసలుగా చేస్తుందని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేసి ఉద్యోగులకు ఉద్యోగ భద్రత లేకుండా చేస్తుందని, ప్రజల సంక్షేమాన్ని మరిచిపోయి కార్పొరేట్లకు అప్పనంగా ప్రభుత్వ రంగ సంస్థలను అప్పజెప్పడం జరుగుతుందని, రైతులకు మూడు చట్టాలను తీసుకువచ్చి వెనక్కి తీసుకునే సందర్భంలో ఇచ్చిన హామీలను నేటి వరకు నెరవేర్చకపోవడం జరిగిందని, వ్యవసాయ కార్మికులకు 200 రోజులు పని కల్పించి 600 రూపాయలు రోజువారి కూలివెత్తనం ఇవ్వాలని, పట్టణంలో ఉపాధి హామీ పనిని చేపట్టాలని, ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని నిరుద్యోగాన్ని నిర్మూలించాలని, దేశంలో మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టకుండా మరిన్ని విద్వేషాలను రెచ్చగొడుతున్న పట్టించుకోకుండా మహిళల హక్కులను బిజెపి కేంద్రమంత్రులు, ఎంపీలతో సహా ధిక్కరిస్తున్న, ఇటీవల మణిపూర్లో మహిళలపై జరిగిన దాడులను చేసిన వారిపై చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యం చేయడం దుర్మార్గమని వీటన్నింటినీ సాధించుకోవాలంటే, కాపాడుకోవాలంటే తప్పకుండా బీజేపీని, మోడీని దేశం నుండి తరిమి వేయాలని అప్పుడే ప్రతి ఒక్కరికి విద్యా వైద్యం సమపాళ్లలో దొరుకుతుందని సంపూర్ణ స్వాతంత్రం సాధించిన వాళ్ళం అవుతామని అన్నారు రాబోయే కాలంలో సిఐటియు రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘం ప్రజానాట్యమండలి చేయబోయే కార్యక్రమాలలో రైతులు, వ్యవసాయ కార్మికులు, కార్మికులు, మహిళలు, ఉద్యోగులు కలిసి రావాలని పిలుపునిచ్చారు.



# స్వతంత్ర సమరయోధుల కష్టాన్ని నీరుగారుస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు.

ఆంధ్ర ప్రగతి పాణ్యం ఆగస్టు 14:
నంద్యాల జిల్లా పాణ్యం నియోజవర్గ కేంద్రంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో స్వతంత్ర సమరయోధుల ఫోటోలతో 55 అడుగుల త్రివర్ణ పతాకం జాతీయ జెండాతో విద్యార్థులతో కలిసి ర్యాలీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా సహాయకార్యదర్శి బత్తిని ప్రతాప్ వనము వెంకటాద్రి మాట్లాడుతూ మన భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 76 సంవత్సరాల వెళుతున్న ఇప్పటికీ మన భారతదేశంలో స్త్రీలు ఒంటరిగా వెళ్లడానికి తీవ్ర భయానికి గురవుతున్నారు. వైద్య విద్య వ్యవస్థలో కూడా స్వాతంత్రం లేకుండా దోపిడిదారులకు దళారుల వ్యవస్థ పాలవుతుంది. అని వారన్నారు . బ్రిటిష్ వాళ్లకి ఎదురెల్లి ఎంతోమంది స్వతంత్ర సమరయోధులు స్వాతంత్రం తీసుకొచ్చింది స్వేచ్ఛ సమానత్వం కోసం అయితే ఈ కేంద్ర ప్రభుత్వం స్వేచ్ఛ సమానత్వం కాకుండా పూర్తిగా కాషాయీకరణ చేయడానికి పాల్పడుతుందని అన్నారు. స్వాతంత్రం వచ్చి ఎన్ని సంవత్సరాలు అవుతున్న ఆడవాళ్లకు ఎక్కడ రక్షణ లేదు లైంగిక దాడులు మర్డర్లు మన భారతదేశంలో ఎక్కువ స్థాయిలో జరుగుతున్నాయి. అదేవిధంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని కూడా రక్షణ లేకుండా అవుతుంది. రాజ్యాంగబద్ధ పాలన కాకుండా రాజకీయమైన పాలన చేస్తున్నారు దీనివల్ల ఎంతోమంది పేదలు కూడు గూడు బట్టలేని నిరుపేదలు మన భారతదేశంలో ఉండడానికి కూడా సిగ్గుపడేలా



ఉందని వారన్నారు. ఎంతోమంది సమరయోధులు స్వాతంత్రం తీసుకొచ్చింది ఇందుకేనా అని సూటిగా ప్రశ్నిస్తున్నాము . ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

# గడప గడపకు...సంక్షేమ అభివృద్ధి... ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి

ఆంధ్ర ప్రగతి నంద్యాల రూరల్ ఆగస్టు 14:
నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని 38వ వార్డు వైయస్సార్ నగర్ లో 135 వ రోజు వార్డు ఇన్చార్జి టీవీ రమణ కౌన్సిలర్ సావిత్రమ్మ ఆధ్వర్యంలో గడపగడపకు-మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ-ప్రజల సమస్యలను శాసనసభ్యులు శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి అడిగి తెలుసుకున్నారు పార్కు నందు మొక్కలను మారడం జరిగింది వార్డు ప్రజలు కొన్ని సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వాటిని త్వరలో గడపగడపకు ప్రభుత్వం కార్యక్రమంలో వచ్చిన నిధుల నుండి సమస్యలను పరిష్కరిస్తామని తెలుపడంతో ప్రజలు ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి మాట్లాడుతూ అవినీతికి తావు లేకుండా పలు సంక్షేమ పథకాలతో పాటు .. ప్రజా ప్రయోజనాల కోసం అనేక అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తూ విశ్వసనీయతకు మారుపేరుగా పాలన సాగిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డికే చెందుతుందన్నారు., రాష్ట్రంలోని ప్రతి కుటుంబాన్ని తన సొంత కుటుంబంగా భావిస్తూ -అందరి సంక్షేమం ,అభ్యున్నతికై వైయస్ జగన్ కృషి చేస్తున్నారని తెలిపారు. సచివాలయ-వాలంటీర్ వ్యవస్థలను ప్రవేశపెట్టి ప్రభుత్వ పథకాలను ఇంటి ముంగిటకే అందిస్తున్నారని చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకునే విధంగా గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని చేస్తున్నట్లు , ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు క్షేత్రస్థాయిలో అందుతున్నాయా -లేదా ? ,ప్రభుత్వ పనితీరుపై ప్రజల అభిప్రాయాలు తెలుసుకుంటూ , ప్రజలు తమ దృష్టికి తెచ్చిన సమస్యలను తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టేలా ముందుకు సాగుతున్నామన్నారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్



మబ్బున్నిసా, వైసిపి నాయకులు అంకాలయ్య, బాబురావు, నరసింహరావు ,తిరుపతయ్య, జాకీర్ హుస్సేన్, అన్వర్ భాష, రామకృష్ణారెడ్డి, ప్రసాద్ రెడ్డి, పుల్లమ్మ, వెంకటస్వామి, ఆచారి, రాము, ఉమాకాంతయ్య ,బాబు ,చిరు, సోమశేఖర్ ,శివ ,గోరే ,ముర్తుజా చెన్నప్ప ,మరియు వార్డు సచివాలయ సిబ్బంది మరియు వాలంటరీలు వార్డు ప్రజలు పాల్గొన్నారు

# పేద మెరిట్ విద్యార్థులకు న్యాయం చేయకపోతే ప్రభుత్వం మెడికల్ కళాశాలను ముట్టడిస్తాం

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 14:
రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభం కానున్న ఐదు మెడికల్ కళాశాలలో 100% కన్వీనర్ కోటాలో సీట్లను భర్తీ చేయాలని,107,108 జీవోలను రద్దు చేయాలని, బీ,సీ కేటగిరీలను రద్దుచేసి రిజర్వేషన్ల ప్రకారమే సీట్లను భర్తీ చేసి పేద మెరిట్ విద్యార్థులకు న్యాయం చేయాలని కోరుతూ ఈరోజు నంద్యాల పట్టణంలో ఉన్నటువంటి ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ప్రిన్సిపల్ స్వర్ణలత గారిని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని ఏఐఎస్ఎఫ్ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ధనుంజయ్ తెలిపారు.
ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ నంద్యాల జిల్లా కార్యదర్శి ధనుంజయుడు మాట్లాడుతూ పేద మెరిట్ విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేసే 107,108 జీవోలను రద్దు చేయాలని, ఏపీలో నూతనంగా ప్రారంభిస్తున్న ఐదు ప్రభుత్వం మెడికల్ కళాశాలలో 100% సీట్లను కన్వీనర్ కోటాలోనే భర్తీ చేయాలని



వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం మెరిట్ విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేయడానికి కుట్రలు చేసి బి,సి కేటగిరీలు చేసి 107,108 జీవోలను తీసుకొని వచ్చి 50% సీట్లను కన్వీనర్ కోటాలో భర్తీ చేసి 50% సీట్లను అమ్ముకోవడానికి కుట్రలు చేస్తుందని వారు తెలిపారు. నంద్యాల జిల్లాలో కూడా ఏర్పాటు అవుతున్నటువంటి మెడికల్ కళాశాలలో 100% సీట్లను పేద మెరిట్ విద్యార్థులకు కన్వీనర్ కోటలోనే భర్తీ చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాకాకుండా రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ సీట్లను అమ్ముకునే ప్రయత్నం చేసి పేద విద్యార్థులకు అన్యాయం చేస్తే ఏఐఎస్ఎఫ్ గా చూస్తూ ఊరుకోమని వారు హెచ్చరించారు. కన్వీనర్ కోటాలో సీట్లను భర్తీ చేయకుండా మెడికల్ సీట్లను అమ్ముకుంటే రానున్న రోజుల్లో మెడికల్ విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు సిద్ధమవుతామని, అవసరమైతే నంద్యాల ప్రభుత్వం మెడికల్ కళాశాలను ముట్టడిస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నంద్యాల జిల్లా ఉపాధ్యక్షులు సురేష్, సహాయ కార్యదర్శి ఎర్రిస్వామి పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్

ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఆగస్టు 14:
నంద్యాల పట్టణంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించనున్న 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఏర్పాట్లను సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమున్ పరిశీలించారు. జాతీయ పతాక ఆవిష్కరణ మొదలుకొని కార్యక్రమ ఆద్యంతం వరకు చేస్తున్న ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. వేదిక బ్యాక్ డ్రాప్, పోలీస్ సాయిధ దళాల మార్చ్ ఫాస్ట్, సీటింగ్ అరేంజ్మెంట్, పాఠశాల విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు తదితర ఏర్పాట్లపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. డి ఆర్ డి ఏ, డ్వామా, ఎస్సీ కార్పొరేషన్, హౌసింగ్ , వ్యవసాయం స్త్రీసంక్షేమ శాఖ, గ్రామీణ నీటి సరఫరా, గిరిజన సంక్షేమం, వైద్య ఆరోగ్యం, ఉద్యానం, రవాణా, సూక్ష్మ సేద్యం, సివిల్ సప్లైస్, అగ్నిమాపక తదితర శకటాలను ప్రదర్శించనున్నారు. అలాగే సంబంధిత శాఖలన్నీ కూడా తాము చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలపై చేస్తున్న ఛాయాచిత్ర ప్రదర్శన ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. స్వాతంత్ర



దినోత్సవ వేడుకలకు చేస్తున్న ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ తో పాటు డిఆర్వో పుల్లయ్య, ఏఎస్పి వెంకట్రాముడు, సంబంధిత అధికారులు చేస్తున్న ఏర్పాట్లను కలెక్టరుకు వివరించారు. జిల్లా ఇన్చార్జి మంత్రి సాయి దళాల మార్చ్ ఫాస్ట్ ను పరిశీలించే నిమిత్తం ఏర్పాటు చేసిన పరిశీలన వాహనాన్ని కలెక్టర్ పరిశీలించి తగు సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ఈ శ్రీధర్ రెడ్డి, డిఆర్డిఏ పిడి శ్రీధర్ రెడ్డి, డిఎం అండ్ హెచ్ ఓ వెంకటరమణ ,డిఎస్పి మహేశ్వర్ రెడ్డి తదితరులు కలెక్టర్ వెంట వున్నారు.

# బుక్కాపురం గ్రామంలో పల్లెనిద్ర.

ఆంధ్ర ప్రగతి మహానంది ఆగస్టు 14:
మహానంది మండలం బుక్కాపురం గ్రామంలో మహానంది ఎస్సై నాగేంద్ర ప్రసాద్ ఆదివారం రాత్రి పల్లె నిద్ర కార్యక్రమం చేపట్టారు. తమ సిబ్బందితో కలిసి గ్రామంలో సమస్యలపై ఆరా తీశారు. ఏదైనా సమస్య ఉంటే తెలియజేయాలని



ఇక్కడ పరిష్కారం కాకుంటే ఉన్నత అధికారులకు తెలియజేసి సమస్య పరిష్కరిస్తామన్నారు. సోదర భావంతో గ్రామస్తులు కలిసిమెలిసి జీవించాలని ఎస్సై నాగేంద్రప్రసాద్ సూచించారు.

# రైలు కింద పడి యువకుడు మృతి .

ఆంధ్ర ప్రగతి నంది పల్లె ఆగస్టు 14:
నంద్యాలలో రైలు కిందపడి యువకుడు మృతి చెందాడు నంద్యాల - నంది పల్లె రైలు మార్గం లో 254/ 17 కిలోమీటర్ రాయి వద్ద సోమవారం యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడని రైల్వే పోలీసులు తెలిపారు యువకుడు వయస్సు 25 సంవత్సరాలు ఉంటుందని ఇతర ఆనవాళ్లు గుర్తులు ఏమి లేవని



తెలిపారు ఎవరికైనా సమాచారం తెలిస్తే రైల్వే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

# బైక్ ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని పరామర్శించిన ఓబుల్ రెడ్డి.

ఆంధ్ర ప్రగతి బనగానపల్లె ఆగస్టు 14:
బనగానపల్లె పట్టణం బిసి కాలనీ కి చెందిన చోటు అనే యువకునికి ఈ నెల 9 వ తేదీన బెతంచేర్ల ఘాట్ వద్ద మోటర్ బైక్ ప్రమాదం లో తీవ్ర గాయాలు అయి చికిత్స పొంది ఇంటికి తిరిగిరావడంతో విషయాన్ని తెలుసుకొన్న బనగానపల్లె నియోజకవర్గ వైయస్సార్ పార్టీ నాయకులు కాటసాని




ఓబుల్ రెడ్డి చోటు ను పరామర్శించి ఆ కుటుంబ సభ్యులను పరామర్శించి మనో ధైర్యాన్ని కల్పించారు.అనంతరం కాటసాని.ఓబుల్ రెడ్డి చోటు కు ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ పార్టీ మైనార్టీ నాయకుడు అత్తర్ జాహిద్ హుస్సేన్ ,పాపిరెడ్డి సుదర్శన్ రెడ్డి, అంబటి రవికుమార్ రెడ్డి, అత్తార్ అఖిల్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో అధికమవుతున్న మహిళల మిస్సింగ్ కేసులు



ఆంధ్ర ప్రగతి డోన్ ఆగస్టు 14:
రాష్ట్రంలో అధికంగా మహిళలు మిస్సింగ్ కావడం బాధాకరం అని యస్సీ యస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి అన్నారు. డోన్ పట్టణం ఆటోనగర్ లో యస్సీ యస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా మహిళా ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి, రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నంది విజయలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళల మిస్సింగ్ కేసులు రోజు రోజుకు పెరిగిపోతున్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. దాదాపు ఆంధ్రప్రదేశ్ లో అధికారికంగానే 38,000 మహిళల మిస్సింగ్ కేసులు నమోదు అయ్యాయి అంటే రిజిష్టర్ కానివి ఇంకా ఎన్నో. మహిళలపై జరుగుతున్న నేరాలను అరికట్టడంలో పోలీసు అధికారులు పూర్తిగా విఫలం అయ్యారని ఆమె అన్నారు. మహిళలు ఏకమై సంఘటిత పోరాటాలకు సిద్ధం కావాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది రాధిక, వెంకటలక్ష్మి, శిరోమణి, బోయ లక్ష్మీదేవి, దూదేకుల షేకూన్ బీ,వడ్డే వరలక్ష్మీ, ఉషారాణి, పద్మావతి, పుల్లమ్మ, సుబ్బలక్ష్మి, చాంద్ బీ, వడ్డే సరోజ, చాకలి సరోజ, ఆకుతోట పద్మావతి, గుండెపోగు ప్రభావతి, కొమ్ము పెద్దక్క మంగమ్మ , లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ బ్యాట్లను పంపిణీ చేసిన కాటసాని ఓబుల్ రెడ్డి.

ఆంధ్ర ప్రగతి బనగానపల్లె ఆగస్టు 14
బనగానపల్లె నియోజకవర్గం శాసన సభ్యులు కాటసాని రామిరెడ్డి గారి స్వగృహం నందు బనగానపల్లె నియోజకవర్గ వైయస్సార్ పార్టీ యువ నాయకులు కాటసాని ఓబుల్ రెడ్డి గారు అవుకు మండలం గుండ్ల శింగవరం,గోకుల దీన్నే, కోవెలకుంట్ల మండలం అమడాల, కంపమళ్ళ మరియు సంజామల మండలం రెడ్డిపల్లే గ్రామాలకు చెందిన యువత కు క్రీడలను ప్రోత్సహించడానికి



ఉచితంగా క్రికెట్ బ్యాట్ లను పంపిణీ చేశారు.
ఈ కార్యక్రమం లో వైయస్సార్ పార్టీ మైనారిటీ నాయకుడు ఆత్తార్ జాహీద్ హుస్సేన్, సోముల వెంకటేశ్వర రెడ్డి,ఖానిక్, అత్తార్ అఖిల్ హుస్సేన్,కటికవాని కుంట మోహన్ రెడ్డి, వైయస్సార్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# రాయలసీమ రీజియన్ ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా కరుణామయ విద్యాసంస్థల చైర్మన్ దండే దస్తగిరి నియామకం.



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 14:
ఆదివారం తిరుపతి పట్టణంలో జరిగిన ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ (అప్సా) రాయలసీమ రీజియన్ కరస్పాండెంట్ల సమావేశంలో రాయలసీమ రీజియన్ ప్రైవేట్ స్కూల్స్ అధ్యక్షులుగా నంద్యాల ప్రాంతానికి చెందిన కరుణామయ విద్యాసంస్థల చైర్మన్ దండే దస్తగిరి నీ, కార్యదర్శి గా తిరుపతి పట్టణానికి చెందిన బాబా రమేష్ నీ ఎన్నుకోవడం జరిగిందని రాష్ట్ర గౌరవ అధ్యక్షులు సుందర్ రామ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర గౌరవ అధ్యక్షులు సుందర్ రామ్ మాట్లాడుతూ ప్రవేట్ పాఠశాలలకు అండగా ఉంటూ, కష్టపడే గుణం ఉన్న దండే దస్తగిరిని రాయలసీమ రీజియన్ ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ అధ్యక్షులుగా ఎంపిక చేయడం ఆనందంగా ఉందని, కచ్చితంగా రాయలసీమ రీజియన్ లో దండే దస్తగిరి నాయకత్వంలో అప్సా బలోపేతం చెందుతుందని తెలిపారు. నంద్యాల ప్రవేట్ స్కూల్స్ అసోసియేషన్ కార్యదర్శిగా, ప్రవేట్ స్కూల్స్ అసోసియేషన్ పట్టణ అధ్యక్షుడిగా, నంద్యాల జిల్లా అధ్యక్షుడిగా పనిచేస్తున్న సమయంలో ప్రైవేట్ పాఠశాలలకు సంబంధించిన ఎన్నో సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించడం జరిగిందని, కరస్పాండెంట్లకు అండగా ఉండేవారని, ఆయన పట్టణ అధ్యక్షులుగా ఉన్నప్పుడు కరెస్పాండెంట్స్ అందరినీ ఏకతాటిపై తీసుకువచ్చి పాఠశాలలను కేటగిరీలుగా విభజించి ఫీజుల నియంత్రణ చేపట్టడం జరిగిందని తోటి కరస్పాండెంట్లు తెలిపారు. రాయలసీమ రీజియన్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికైన దండే దస్తగిరిని నంద్యాల జిల్లా కి చెందిన పలువురు కరస్పాండెంట్లు అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా దండే దస్తగిరి మాట్లాడుతూ జిల్లాలో ప్రవేట్ పాఠశాలకు సంబంధించి ఏ సమస్య వచ్చినా తక్షణమే స్పందించి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. త్వరలో నంద్యాల జిల్లా అధ్యక్ష, కార్యదర్శులను అలాగే నంద్యాల పట్టణ అధ్యక్ష, కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రవి కిండర్ గార్డెన్ కరస్పాండెంట్ పడకల సుబ్రహ్మణ్యం, బాలకాడమీ విద్యాసంస్థల కరస్పాండెంట్ రవీంద్రనాథ్, నారాయణ పాండే స్కూల్ కరస్పాండెంట్ పాండే, గుడ్ డే స్కూల్ కరస్పాండెంట్ రసూల్ అజాద్, సై స్కూల్ కరస్పాండెంట్ బత్తుల వెంకటేశ్వర్లు, న్యామతుల్ల, కాసిం, నాగరాజ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపిన ఐదు మందికి జైలు శిక్షి.

## - జిల్లా అడిషనల్ ఎస్పీ జి.వెంకట రాముడు



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 14 :
మద్యం సేవించి వాహనాలు నడిపిన వారికి జైలు శిక్షా విధించిన న్యాయస్థానం.

నంద్యాల జిల్లాలో రోడ్డు ప్రమాదాలను నివారించడానికి నంద్యాల జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి వారి అదేశాలమేరకు నంద్యాల పట్టణంలో మద్యం సేవించి వాహనములు నడిపే వారిపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుంది.
ఈ సందర్భంగా నంద్యాల ట్రాఫిక్ పోలీస్ వారు ట్రాఫిక్ సిఐ శ్రీ షేక్.ఇస్మాయిల్ ఆధ్వర్యంలో వారి సిబ్బందిచే సంజీవ నగర్ గెట్ వద్ద డ్రంకన్ డ్రైవ్ నిర్వహించగా 05 (ఐదు మంది )వ్యక్తులు మద్యం తాగి వాహనాలు నదిపుతు పోలీస్ వారి తనిఖీలో పట్టుబడడం జరిగింది.
ఈరోజు కోర్ట్ లో వారిని హాజరు పెట్టగా గౌరవ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ శ్రీ ఆర్.రాంభూపాల్ రెడ్డి మద్యం తాగి వాహనాలు నడిపి ఐదు మందికి జైలు శిక్ష విధించారు.
మద్యం తాగి జైలు శిక్ష కు లోనైన వారి వివరాలు

1) మండ్ల బ్రహ్మానాయుడు
%ూ/శీ% పెద్దరాయుడు
%ూస్త్రవ : 39 ఎతీం%, సాంబవరం గ్రామం, గోస్పాడు మండలం
2) %ూ% సాల్మన్ రాజ్
%ూ/శీ% దావీదు
%ూస్త్రవ : 50 ఎతీం%, భీమవరం గ్రామం, మహానంది మండలం
3) %ఖ% రాజు
%ూ/శీ% దివాకర్
%ూస్త్రవ : 25 ఎతీం%, మూలసగరం, నంద్యాల మండలం
4) అల్వ కొండ రమేష్
%ూ/శీ% ఆల్వ కొండ జయన్న
%ూస్త్రవ : 30 ఎతీం%, రాయ మాల్పురం గ్రామం, నంద్యాల మండలం
5) %ూ% రవికుమార్
%ూ/శీ% శంకరయ్య
%ూస్త్రవ : 43 ఎతీం%, నందమూరి నగర్, నంద్యాల మండలం

పై ఐదు మందికి 02 రోజులు జైలు శిక్ష విదించడం జరిగింది.
ఈ సంధర్భంగా అడిషనల్ ఎస్పి మాట్లాడుతూ ప్రతి రోజు జిల్లాలోని అన్నీ పోలీసు స్టేషన్ పరిదులలో ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాలు నిర్వహించి పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుంది.

ఎక్కువ ప్రమాదాలు మద్యం సేవించి వాహనం నడపడం వలన జరుగుతున్నాయి. ఒక ప్రమాదం వలన ఎన్నో కుటుంబాలు చిన్నా బిన్నం అవుతున్నాయి.
ఒక వ్యక్తి మద్యం మత్తులో వాహనం నడిపి ప్రమాదం చేయడం వలన తనతోపాటు ఎదుటి వ్యక్తి మరియు అతని కుటుంబం ఇబ్బందులు పడటం జరుగుతుంది.
కోర్ట్ వారు కుడా మద్యం సేవించి వాహనములు నడపడాన్ని త్రీవ్రంగా పరిగణిస్తున్నారు.గతంలో కూడా మద్యం సేవించి వాహనాలు నడిపిన వారికి జైలు శిక్ష మరియు జరిమానా కూడా విదించడం జరిగింది.
కాబట్టి వాహన చోదకులు ట్రాఫిక్ నియమ నిబంధనలు, మోటార్ వాహన చట్టాలను పాటిస్తూ సురక్షితంగా ప్రయాణం చేస్తూ గమ్యం చేరాలని నంద్యాల జిల్లా అడిషనల్ ఎస్పీవెంకట రాముడు తెలియజేయటం జరిగింది.

# కేసీ కెనాల్ ఆయకట్టు రైతులను ఆదుకోవాలి.

ఆంధ్ర ప్రగతి నందికొట్కూరు ఆగస్టు 14:
శ్రీశైలం ప్రాజెక్టులో సర్వం కోల్పోయి రాయలసీమ లోని అన్ని జిల్లాలకు సాగు, త్రాగునీటిని మరియు మద్రాస్ రాష్ట్రానికి త్రాగునీటి కోసం త్యాగం చేసిన పగిడ్యాల మండలం కెసి కెనాల్ ఆయకట్టు రైతులు ఆదుకోవాలని పటేల్ సెంటర్ నందు రాస్తారోక్ నిర్వహించడం జరిగింది. అఖిల భారత రైతుకుల సంఘం, భారత కార్మిక సంఘాల సమాఖ్య , వై నరసింహులువై ఆశీర్వాదంకే. అరుణ్ కుమార్ఎమ్. గోపాల్ లు సంఘీభావం తెలియ చేసి వారు మాట్లాడుతూ ఆగస్టు నెల సగం కావచ్చునా గాని ఇప్పటివరకు కెసి కెనాల్కు నీళ్లు విడుదల చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తా ఉంది, ఈ ప్రాంతం నుండిపోతిరెడ్డిపాదుహంద్రీనీవాకాలుల ద్వారా ఇతర ప్రాంతాలకు నీరు తరలించుకుని పోతున్నారు. ఇక్కడ రైతులుసహనంతోఅన్ని ప్రాంతాల రైతులును ఆదుకోవాలని ఉద్దేశంతోఎన్నో త్యాగాలు చేసిఉన్న ఊరునుపొలాలను సర్వం శ్రీశైలం ప్రాజెక్టులో కోల్పోయి ఇతర ప్రాంతాలకు వెలుగులను నింపడం జరిగింది. కానీ ఇక్కడ రైతులను మాత్రం ఆదుకోవడంలో ప్రభుత్వాలు మీనా మేసాలు లెక్కిస్తున్నాయి, స్థానిక శాసనసభ్యుల అయితే నేమి పార్లమెంట్ సభ్యులు అయితేనేమి ఇతర ప్రాంతాలకు మీరు విడుదల చేయడానికి ప్రయత్నిస్తున్నారు గాని ముచ్చుమరి లిఫ్ట్ నుండి కేసీ కెనాల్ కు నిలవడం మాత్రం మర్చిపోయారు. ఇప్పటికే అరకురగా ఉన్న వర్షంతో మొక్కజొన్న మిర్చి కంది తదితర పంటలు వేసుకున్నారు సకాలంలో వర్షం పడటం కెసి కెనాల్ కు నీళ్లు విడుదల చేయడం లేదు అందువలన రైతులు తీవ్ర ఆందోళనకు గురై ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఏర్పడుతుంది, కావున కేసి కెనాల్ కు నీళ్లు వదిలి రైతులను ఆదుకోవాలని వాళ్ళు విజ్ఞప్తి చేశారు, ఈ



కార్యక్రమంలోరైతు సంఘం నాయకులుదివాన్ భాష, హుస్సేనాళం, స్వామన్న, జేమ్స్ గోపాల్, వెంకటరమణ రామకృష్ణ,నాగ లింగం,అలీ హుషన్,మాభాష ,ఆజీమ్,చిన్న వలి తదితర రైతులు పాల్గొన్నారు.

# పిల్లికి బిచ్చం పెట్టినట్టు మాకు నాయ్యు రాజధానీ వద్దు.

ఆంధ్ర ప్రగతి పెద్దకడబూరు ఆగస్టు 14:
చిన్న తుంబళంలో రాయలసీమ రచ్చబండ ఆర్డీఎస్ నిర్మాణం చేపట్టాలి.రాయలసీమ స్టీరింగ్ కమిటీ చైర్మన్ బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి.కర్నూలు జిల్లాలోని పెద్దకడబూరు మండల పరిధిలోని చిన్న తుంబళం గ్రామంలో రాయలసీమ స్టీరింగ్ కమిటీ చైర్మన్ బైరెడ్డి రాజశేఖరెడ్డి ఆధ్వర్యంలో రాయలసీమ రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాయలసీమకు అన్ని పార్టీలు తీవ్ర అన్యాయం చేస్తున్నాయని మండిపడ్డారు.కర్ణాటక రాష్ట్రంలో అప్పర్ బద్ర ప్రాజెక్టుపడితే రాయలసీమ ఎడారి అవుతుందని అన్నారు. రాయలసీమలో రాజకీయ నాయకులు ఇసుక దందా అక్రమ మద్యం మట్కా దందా ఉన్న శ్రద్ధ రాయలసీమ అభివృద్ధిపై లేదని వారు మండిపడ్డారు.రాయలసీమకు నీళ్లు నిధులు నియమాకాలలో న్యాయం చేసి ,కృష్ణా నదిపై ఐకానిక్ బ్రిడ్జి బదులు రోడ్డు కం బ్యారేజ్ నిర్మించాలని వారు తెలియజేశారు.
రాయలసీమను పట్టించుకోకపోతే ప్రజలే తగిన బుద్ధి చెప్తారని వారు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో రాయలసీమ స్టీరింగ్ కమిటీ నాయకులు సీమ కృష్ణ,రాజు,నవీన్ కుమార్ ఖాజా తదితరులు పాల్గొన్నారు.





# స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబాలకు సన్మానం.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 14:
ఆజాధిక అమృత్యోత్సవాలలో భాగంగా సోమవారం రోజున స్థానిక రామకృష్ణ డిగ్రీ కాలేజీలో అమరులైన కీర్తిశేషులు గోపాల్ ఇండియన్ ఆర్మీ 1993 వ సంవత్సరంలో జమ్మూకాశ్మీర్లో తీవ్రవాదుల ఎదురు దాడిలో విరోచతముగా పోరాడి ప్రాణాలు విడిచిన గోపాల్ నంద్యాల మండలం చాపిరేవుల గ్రామానికి చెందిన లింగమ్మకు ఏకైక సంతానం దేశ సేవలు ప్రాణాలు కోల్పోయిన అట్టి వ్యక్తిని కన్న తల్లి లింగమ్మ ఆ తల్లికి అండగా నంద్యాల డాక్టర్స్ బృందం నిలబడ్డారు. ఆ తల్లికి సన్మానం చేసి 25 వేల రూపాయలు ఆర్థిక సహకారం చేయడం జరిగింది. అదేవిధంగా బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ పనిచేసిన కృష్ణుడు 21 సంవత్సరాలు దేశ సేవ చేసిన జవాన్ కు సన్మానించడం జరిగింది. డాక్టర్ విజయబాబు మాట్లాడుతూ దేశ సేవ చేయాలంటే అందరూ ఆయుధాలు పట్టాల్సిన అవసరం లేదని పర్యావరణాన్ని కాపాడటం కూడా దేశసేవనని ప్లాస్టిక్ వాడకం తగ్గించడం కూడా దేశసేవనని సేంద్రియ వ్యవసాయం చేయడం కూడా దేశసేవయేనని గో సంరక్షణ కూడా దేశసేవయేనని స్వదేశీ వస్తువులు వాడటం కూడా దేశసేవనే అవుతుందని ప్రతి ఒక్కరిలో మాతృభావన దేశభక్తి భావన అలవరుచుకోవాలని అప్పుడే దేశం ముందుకు వెళుతుందని ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ హరినాథ్ రెడ్డి డాక్టర్ నేట్ల మహేశ్వర్ రెడ్డి డాక్టర్ విజయ బాబు గారు డాక్టర్ శిల్ప రాంప్రసాద్ నరసింహారాజు రామకృష్ణ డిగ్రీ కాలేజ్ మేనేజర్ ప్రగతి ప్రిన్సిపల్ సుబ్బయ్యతదితరులు పాల్గొని విద్యార్థులకు మార్గదర్శనం చేశారు.

# నా భూమి- నా దేశం

## నేల తల్లికి నమస్కారం- వీరులకు వందనం.



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 14:
ఆజాదిక అమృత్ మహోత్సవంలో భాగంగా నంద్యాల నియోజకవర్గంలో శాసనసభ్యులు శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి సహకారంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశానుసారం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్లమెంటు సభ్యులు శాసనమండలి సభ్యులు ,చైర్ పర్సన్ ఇతర ప్రజాప్రతినిధులు మున్సిపల్ అధికారులు నంద్యాలలో స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్న కుటుంబ సభ్యులను సత్కరించడం జరిగింది. వారందరినీ కలుసుకోవడం సన్మానించడం చాలా ఆనందంగా ఉంది వారి స్ఫూర్తితో ముందుకు సాగుదాం. ఈ కార్యక్రమం అనంతరం జాతీయ జెండాకు వందనం సమర్పించి మొక్కలను నాటడం జరిగింది . కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్న వారిని స్మరించుకుంటూ వారి స్ఫూర్తితో దేశంలో కులాలకు ,మతాలకు ప్రాంతాలకు అతీతంగా ఐక్యంగా ఉండాలని భారతదేశ అభ్యున్నతిలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి ,నీరు, నేలను అందించాలని లక్ష్యంతో సాగాలని ప్రతిజ్ఞ చేశారు.

# పంచాయతీల్లో క్యాష్ లెస్ పేమెంట్స్.

ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 14 :
రేపటి నుంచి అన్ని గ్రామ పంచాయతీల్లో క్యాష్ లెస్ పేమెంట్స్ మాత్రమే కొనసాగనున్నాయి. ఆస్తి పన్ను, ఇంటి, నీటి పన్ను సహా ఏదైనా ఫోన్ పే, పేటీఎం, గూగుల్ పే, నెట్ బ్యాంకింగ్, డెబిట్ కార్డ్స్ ద్వారానే చెల్లింపులు చేయాల్సి ఉంటుంది. ఇందుకు వీలుగా అధికారులు అన్ని పంచాయతీలకు స్పెషల్ బ్యాంక్ అకౌంట్లను తెరిచారు. కాగా, ఆగష్టు 15 నుంచి అన్ని రాష్ట్రాల పంచాయతీల్లో నగదు రహిత లావాదేవీలను కేంద్రం తప్పనిసరి చేసింది



# గోవును కాపాడాలి భూమిని కాపాడాలి.

ఆంధ్ర ప్రగతి కర్నూలు ఆగస్టు 14:
గోవును కాపాడాలి భూమిని కాపాడాలి అనే నినాదంతో తెలంగాణ ఆంధ్రప్రదేశ్ తమిళనాడు మూడు రాష్ట్రాల మీదుగా పాదయాత్ర చేస్తున్న శ్రీ బాలకృష్ణ గురుస్వామి బృందం ఓర్వకల్ మండలం హుసేనాపురం గ్రామంలో గోమాత పూజ మరియు గోమాత నుండి కలిగే లాభాలను విశేషాలను గ్రామస్తులకు తెలిపాలని హుసేనాపురం గ్రామస్తులు నిన్న కర్నూల్ కు చేరుకున్న బాలకృష్ణ గురుస్వామి బృందం వారిని కోరారు. ఈ పాదయాత్రలో శ్రీశ్రీశ్రీ తిదండి చిన్న జీయర్ స్వామీజీ ప్రియ శిష్యులు శ్రీ యోగిష్ ప్రభు జి కూడా పాల్గొంటూన్నారు హుసేనాపురం గ్రామస్తులు మరియు చుట్టుపక్కల గ్రామస్తులు పాల్గొని గోమాత ఆశీస్సులు పొందాలని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని శ్రీ కోనేటి ఆంజనేయ స్వామి ఆలయ సేవకులు అర్వేటి రమేష్ శెట్టి మరియు హుసైనాపురం గ్రామస్తులు కోరారు.



# భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే గౌరు చరిత.



ఆంధ్ర ప్రగతి పాణ్యం ఆగస్టు 14:
ఈరోజు పాణ్య%శీ% నియోజకవర్గం మండలం పాణ్య%శీ% మండలం భూపనపాడు గ్రామంలో మహా శక్తి కార్యక్రమం నిర్వహించి గ్రామం లో చంద్రబాబు నాయుడు ప్రవేశ పెట్టిన మినీ మేనిఫెస్టో,సూపర్ సిక్స్ పదకాలను ప్రకటించడం తో ఇంటింటికీ తిరిగి ప్రతి యొక్కకరపత్రాలను అందజేస్తూ మహిళకు పథకాల గురించి వివరిస్తున్న పాణ్య%శీ% మాజీ ఎమ్మెల్యే టీడీపీ ఇంచార్జి శ్రీమతి గౌరు చరిత రెడ్డి
ఈ భూపన పాడు గ్రామం బిసి కాలని లో ప్రధానంగా రోడ్లు,డ్రైనేజీ సమస్యలతో రొడ్లపై నడవలేక ఇబ్బంది పడుతున్నాం అని అవేదన వ్యక్తం చేశారు.

కొన్ని నెలల క్రితం ఈ గ్రామానికి వచ్చిన ప్రస్తుత పాణ్య%శీ% వైసిపి ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి వస్తే,గ్రామస్థులు అందరూ ఊరు లోకి రాకుండా అడ్డగించారు,మీరు గెలిచి 4 సంవత్సారాలు అయింది,మా ఊరికి ఎం అభివృద్ధి చేశారు అని నిలదీయడం జరిగింది,
మా బిసి కాలనిలో రోడ్లు డ్రైనేజీ తో మునిగి పోయినాయి అని ఆవేదన వ్యక్తం చేసి, గ్రామస్థులు ఊరిలోకి రాకుండా ఎమ్మెల్యే ను అడ్డుకున్నారు.
అంతే కాకుండా ఈరోజు మహాశక్తి కార్యక్రమానికి ఈ భూపాన పాడు గ్రామానికి వచ్చిన మాజీ ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డికి,బిసి కాలానికి చెందిన మహిళలు,గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు,అనంతరం బిసి కాలని లో పర్యటించి గౌరు చరితరోడ్లు డ్రైనేజీ సమస్యలను తెలుసుకుంటూ వారి ఆవేదనను అర్థం చేసుకుని,కాలని ప్రజలతో మాట్లాడుతూ ఈ వైసీపీ ప్రభుత్వం లో ఏ ఒక్క ఇటుక కట్టిన ఘనత లేదు అని స్థానికులకు తెలియజేసారు,మళ్ళీ తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం వస్తేనే మన సమస్యలు అన్నీ పూర్తి అవుతాయి అని,ఆంధ్ర ప్రదేశ్ కి అభివృద్ధి దాత చంద్రబాబు నాయుడు అని హర్షం వ్యక్తం చేశారు,2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకు ఓటు వేసి చంద్ర బాబు నాయుడు గారిని ముఖ్యమంత్రి చేసుకోవాలని,
ఈ గ్రామంలోని బిసి కాలని లో మీరు రోడ్ల పై డ్రైనేజీ నీళ్ళు వచ్చి తిరగకుండా ఇబ్బందిపడుతున్నరు అని, గెలిచిన వెంటనే ఈ సమస్యను పరిష్కరిస్తానని గ్రామస్థులకు గౌరు చరిత హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమం లో పాణ్య%శీ% మండల ముఖ్య నాయకులు కార్యకర్తలు భూపనపాడు గ్రామ నాయకులు, కార్యకర్తలు టీడీపీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మిక సంఘం సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి.



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 14:
భవన మరియు ఇతర నిర్మాణంగా కార్మిక సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని కోరుతూ సోమవారం ఐఎఫ్టియు ఆధ్వర్యంలో లేబర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించడం జరిగింది అనంతరం ఏసీఎల్ కు వినతి పత్రం సమర్పించడం జరిగింది. సందర్భంగా ఆదర్శ భవన నిర్మాణ కార్మిక సంఘం ఐఎఫ్టియు నంద్యాల డివిజన్ అధ్యక్షులు ఎస్ మహమ్మద్ పిడిఎస్యు ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎస్ ఎం డి రఫీలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు లో ఉన్నటువంటి కోట్లాది రూపాయలను ఇతర రంగాలకు మరలించడం దుర్మార్గమైన చర్యని పేర్కొన్నారు బిఓసి బోర్డులో ఉన్నటువంటి నిధులను భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం మాత్రమే ఖర్చు చేయాలని పై నాయకులు డిమాండ్ చేశారు 65 సంవత్సరాలు నిండిన ప్రతి భవన నిర్మాణ కార్మికుడికి నెలకు 5000 రూపాయల చొప్పున పెన్షన్ సౌకర్యం కల్పించాలని పెండింగ్ లో ఉన్న క్లైమ్లను పరిష్కరించాలని భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలను ప్రమాదవశాత్తు మరణించిన కార్మికులకు సహజ మరణాలకు మరియు ప్రసూతి తదితర స్కీములకు చెల్లించే డబ్బులు వెంటనే చెల్లించాలని పై నాయకులు డిమాండ్ చేశారు ప్రతి భవన నిర్మాణ కార్మికుడికి హెల్త్ కార్డు మరియు పిఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. నిరుపేదలైన అర్హులైన భవన నిర్మాణ కార్మికులకు ఇంటి స్థలము ఇచ్చి గృహాలు నిర్మించాలని డిమాండ్ చేశారు ఇతర రంగాలకు మళ్లించిన నిధులను తక్షణమే సంక్షేమ బోర్డు కు జమ చేయాలని పై నాయకులు డిమాండ్ చేశారు. ప్రతి భవన నిర్మాణ కార్మికుడికి పదివేల రూపాయలు చొప్పున కార్మికుడి ఖాతాలో జమ చేయాలని గతంలో ప్రభుత్వం కార్మికులకి హామీ ఇచ్చిందని గుర్తు చేశారు అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఏసీఎల్ మురళి సా ర్ కి సమర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆదర్శ భవన నిర్మాణ కార్మిక సంఘం డివిజన్ నాయకులు మున్నా మౌలిసా, ఇంతియాజ్,రహిమాన్,ఇర్ఫాన్ మహబూబ్బాషా, మహబూబ్వాలి, రఫీ పఠాన్ ,రవి,కిరణ్,తదితరులు పాల్గొన్నారు.

# ముస్లింలపై పెట్టిన అక్రమ కేసులను తొలగించాలి.

ఆంధ్ర ప్రగతి తాడేపల్లి ఆగస్టు 14:
ముస్లిం సామాజిక వర్గానికి జనాభా దామాషా పద్దతిలో జస్టిస్ రంగనాథ మిశ్ర,జస్టిస్ రాజేంద్ర సచార్ కమీషన్ నివేదికలను అనుసరించి విద్యా, ఉద్యోగ,రాజాకీయ,సామాజిక రంగాలలో కేటాయింపులు చేయాలని నవరింగ్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు షేక్ జలిల్ అన్నారు. సోమవారం తాడేపల్లి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా
ముస్లిం ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు షేక్ దస్తగిరి మాట్లాడుతూ 2007లో కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లింలకోసం ప్రవేశపెట్టిన రిజర్వేషన్ బి.సి.ఇ.
రిజర్వేషన్ నందు క్లాస్-5, క్లాస్-10 ప్రకారం సయ్యద్ లు, ఫకీర్లు, పాముల,మహమ్మద్ వాళ్ళను కూడా బి.సి.ఇ. లుగా గుర్తించి వారికి కులధృవీకరణ మంజూరు
చేయాలని అన్నారు.జి.ఓ.ను విడుదల చేసినను అది 2013 నుండి మీ సేవలలో ఆప్షన్
లేనందున నిరుపేదలైన ముస్లింలను ప్రభుత్వ సంక్షేమ పథకాలలో లబ్దిపొందలేక నష్టపోతున్నారని అన్నారు. ఈ జి.ఓ.ను పూర్తి స్థాయిలో అమలుచేయాలని కోరుతున్నామని అన్నారు.
ముస్లిం అట్రాసిటీ చట్టం తీసుకొని రావాలని సబ్ప్లాన్ పారదర్శకంగా అమలు చేయాలని కోరారు.రాష్ట్రంలో వక్ఫ్ బోర్డు భూముల మీద ఇచ్చి ఉన్న వ్యక్తిగత పట్టాలు, పాస్బుక్కులను
బేషరతుగా రద్దు చేసి జీ.వో.ను జారీ చేయాలని డిమాండ్ చేశారు.
ముస్లింల కొరకు రాయలసీమ, కోస్తాలో ప్రత్యేక విశ్వవిద్యాలయాలు ఏర్పాటు చేసి అందులో ముస్లింలకు 70% రిజర్వేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.
సామాజిక చైతన్య ఉద్యమ నాయకులు ఎన్ జాకిర్ హుసేన్
మాట్లాడుతూ ముస్లిం యువతకై ప్రతి జిల్లాలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లను విద్యార్థిని
విద్యార్థులకు ప్రత్యేక వసతి గృహములు ఏర్పాటు చేయాలని
గతంలో ప్రస్తుతం రాజకీయ ఒత్తిడిలతో ముస్లింలపై పెట్టిన అక్రమ కేసులనుతొలగించాలని
ఉర్దూను ద్వితీయ భాషగా తప్పనిసరిగా అమలు చేయాలని
డిమాండ్ చేశారు.స్థానిక సంస్థ ఎన్నికలలో






ముస్లింలకు అడ్డంకిగా ఉన్న ఇద్దరి పిల్లల నిబంధన
తొలగించాలని వీటన్నటితో పాటు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల
మ్యానిఫెస్టోలో వాగ్దానం చేసిన అన్ని హామీలను తప్పనిసరిగా అమలు చేయాలని కోరారు.
ఈ కార్యక్రమంలో మానవత అధ్యక్షులు ఎస్ సలీం మాలిక్,మునాఫ్,షరబంద్,
తదితరులు పాల్గొన్నారు.



# వెంకటాపురం గ్రామంలో "నా భూమి- నా దేశం"కార్యక్రమం.

ఆంధ్ర ప్రగతి ఆత్మకూరు ఆగస్టు 14:
ఆత్మకూరు మండలంలోని,వెంకటాపురం గ్రామంలో "నా భూమి- నా దేశం" కార్యక్రమంలో అమరవీరుల త్యాగాలు మరువలేనివని మాతృభూమి స్వాతంత్ర్య పరిరక్షణకు అభ్యున్నతి కోసం ప్రాణ త్యాగం చేసిన వీరులందరికీ వందనం అని ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు అన్నారు.సోమవారం నాడు వెంకటాపురం గ్రామంలోని ఉన్నత పాఠశాల యందు అమరవీరుల శిలాఫలకాని ఏర్పాటు చేసి మొక్కలు నాటించడం జరిగింది.ఈ సందర్భంగా భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి సందేశం జీవితంలో ప్రతిరోజు ప్రతిక్షణం శరీరంలోని ప్రతి అణువు మాతృభూమి కోసం జీవించడమే స్వాతంత్ర సమరయోధులకు మనం అర్పించే నిజ నిజ నివాళి అని,స్వచ్ఛమైన గాలి నీరు సారవంతమైన నేలను భావితరాలకు అందిద్దాం పుడమి తల్లిని కాపాడుకుందాం అని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారి సందేశంను చదివి విద్యార్థులకు వినిపించడం జరిగింది. "నాభూమి-నా దేశం", నేల తల్లికి నమస్కారం,వీరులకు వందనం అని విద్యార్థులకు తెలియజేశారు.అనంతరం విద్యార్థులకు అమరవీరుల ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు జవహర్
నాయక్, గాలిబ్ అహ్మద్, రమణ,పంచాయతీ కార్యదర్శి ప్రభాకర్, శివారెడ్డి, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# 19న జరిగే వార్డు సభ్యుల ఎన్నికల పోటీలో టిడిపి వైసిపి అభ్యర్థులు.



ఆంధ్ర ప్రగతి దొర్నిపాడు ఆగస్టు 14:
దొర్నిపాడు మండలంలోని అర్జునపురం గ్రామంలో ఈనెల 19న జరిగే వార్డు సభ్యుల ఎన్నికల్లో వైసీపీ టిడిపి అభ్యర్థులు గెలుపు నీద నాద అంటూ ఎన్నికల సమయం కోసం అభ్యర్థులు ఎదురుచూస్తున్నారు ఈనెల 8న ఎన్నికల నోటిఫికేషన్ రాగా అభ్యర్థుల నామినేషన్ స్వీకరణకు ఈనెల 8 నుండి 10వ తేదీ వరకు 11న పరిశీలన12 న అభ్యంతరాలు 13న పరిష్కారం 14 తేదీన ఉపసంహరణ 19 తేదీన ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1:00 వరకు ఓటింగ్ అనంతరం ఓట్ల లెక్కింపు సాయంత్రం ఐదు లోపు ఫలితాలు ప్రకటిస్తున్నట్లు ఎంపీడీవో తెలిపారు అర్జునపురం గ్రామంలో జరిగే ఒక వార్డుకు సంబంధించి నాలుగు నామినేషన్లు రాగా అందులో ఒకటి తిరస్కరణకు గురైనట్లు మరొకటి ఉపసంహరించుకున్నట్లు ఆయన తెలిపారు ఇద్దరు పోటీలో ఉన్నట్లు ఆయన తెలిపారు 19 జరిగే ఎన్నికల్లో ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా శాంతి భద్రతల కు విఘాతం కలగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు ఎన్నికల అయిన వెంటనే ఓట్ల లెక్కింపు ప్రారంభించి ఫలితాలు ప్రకటిస్తామని ఆయన తెలిపారు ఎన్నికలకు సంబంధించి అన్ని ఏర్పాట్లును పూర్తి చేశామని తెలిపారు.

# గుండుపాపల గ్రామంలో శిలాఫలకం ఆవిష్కరణ.



ఆంధ్ర ప్రగతి దొర్నిపాడు ఆగస్టు 14:
మండలంలోని గుండు పాపల గ్రామంలో సోమవారం ఎంపీడీవో సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో నాభూమి నాదేశం కార్యక్రమంలో భాగంగా శిలాఫలకం ఆవిష్కరించినట్లు ఎంపీడీవో సుబ్బారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీరులకు వందనం జెండాకు వందనం చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నంద్యాల జిల్లా ఎంపీపీల సంఘం కన్వీనర్ గోపవరం అమర్నాథ్ రెడ్డి గ్రామ సర్పంచ్ వెంకటేశ్వర్లు పంచాయతీ కార్యదర్శి వెంకటనారాయణ సచివాలయ సిబ్బంది వాలంటీర్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పాణ్యం నియోజవర్గం గొరుకల్లు గ్రామం నందు జలహారతి కార్యక్రమం.



ఆంధ్ర ప్రగతి పాణ్యం ఆగస్టు 14:

గొరుకల్లు రిజర్వాయర్ (శ్రీ నరసింహ రాయ సాగర్)నందు జలహారతి కార్యక్రమం. పాణ్యం. ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి మరియు నంద్యాల పార్లమెంట్.సభ్యులు పోచా బ్రహ్మానంద రెడ్డిపాణ్యం మరియు గడివేముల మండలాల రైతులు భారీగా తరలివచ్చారు. ఈ కార్యక్రమం లో, రైతులు ఇప్పుడే వేసే పంటలు రైతులు ఇబ్బంది పడకుండా సకాలంలో వర్షాలు పడని కారణంగా శ్రీశైలం, పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్,బానకచర్ల ,నుండి ఫ్లడ్ వాటర్ ను గొరుకల్ రిజర్వాయర్ నందు నిలువ వుంచకొని, ఈ నీటిని కాలువల ద్వారా పంటలకు సాగునీరు గా అందించే విధంగా ఈ రోజు జల హారతి కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఇరిగేషన్ శాఖ అధికారులు సిఈ.కబీర్,తో పాటు ఎస్ ఈ డి ఈ ఏ ఈ ఈ జె ఈ ఇంజనీర్ లు పాల్గొన్నారు.మండలం లోని సర్పంచులు, ఎంపిటీసీలు,మాజీ జడ్పీటీసీ.సూర్య నారాయణ రెడ్డి,వైఎస్ఆర్సీపీ నాయకులు రైతులు పాల్గొన్నారు.